www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
27 అక్టోబర్ 2023

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

## టీఎస్ సెట్ 2023కు సర్వం సిద్ధం

ఈ నెల 28 నుండి 30 వరకు

రాష్ట్రవ్యాప్తంగా,

ఏపీలో 43 పరీక్ష కేంద్రాలు

హాజరుకానున్న 40838 అభ్యర్థులు

సెట్ మెంబర్ సెకరేటరీ

ప్రో.సి.మురళీకృష్ణ



2



## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

సాయన్న హయాంలో ప్రతివార్డు అభివృద్ధి

కంటోన్మెంట్ వార్డు 5లో లాస్యనందిత పాదయాత్ర

ప్రచారం లో సెల్ఫీ దిగి, దండం పెట్టి, కూరగాయలు అమ్మిన లాస్య నందిత

5



## బోయినపల్లి డివిజన్ లో ఎన్నికల ప్రచార శంఖరావం

మాధవరం కృష్ణరావు కలి సొచ్చిన ఓల్డ్ బోయిన్ పల్లి

బూత్ స్థాయి సమావేశం, పార్టీ కార్యాలయం ప్రారంభం

5



## బిఆర్ఎస్ పార్టీకి నత్తి మైసయ్య రాజీనామా

నత్తి మైసయ్య దారిలో పలువురు ప్రజా సంఘాల నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు

బిఆర్ఎస్ లో తెలంగాణ ఉద్యమకారులకు,రాష్ట్ర కార్మికులకు తీవ్ర అన్యాయం

4



# బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు

**రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రానుంది • కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్, విశాలభారతి:** రాష్ట్రంలో అరాచకాలు పెరిగిపోయాయని,బిఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటుతో బుద్ధిచెప్పనున్నారని,రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రానుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్అన్నారు. గురువారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అనంతరం వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన పలువురికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల ధ్యాస అంతా దోచుకోవడం, దోచుకున్న దాన్ని దాచుకోవడం పైనేనని అన్నారు. రాబోయే ఎన్నికలలో ఆ పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్యయాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం,నాయకులు పట్లూరి జగదీశ్వర్, శ్రీధర్ రెడ్డి,గిరి యాదవ్,తాండ్ర శ్రవణ్ రెడ్డి,సురేష్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,మంచె పాండు యాదవ్,బొజ్జం శ్రీశైలంయాదవ్,భోగ మల్లేష్ యాదవ్,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్షానికి నిండు ప్రాణం బలి

■ మృతిరాలి ప్రాణం ఖరీదు 5 లక్షల రూపాయలు

■ ప్రమాదంలో పేదింటి పెద్ద మృతి




సికింద్రాబాద్ కంటోన్మెంట్, విశాలభారతి: ప్రమాదాలు ఎన్ని జరిగినా పేదింటి పెద్ద దిక్కులు ప్రాణాలు కోల్పోవడం ఆ కుటుంబం రోడ్డున పడడం ప్రస్తుతం సమాజం లో మనం చూస్తున్న సంఘటనలు. మిగతా 2లో



## ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

● ఫారం-6,7,8కు సంబంధించి ప్రతిరోజు పెండింగ్ ఉండొద్దు

● ఇవిఎం పై ట్రైనింగ్ కోసం అధికారులు సిద్దంగా ఉండాలి

● ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి వాహనాలకు జిపిఎస్ 2లో

## ఓయూ 83 స్నాతకోత్సవంకు ఏర్పాట్లు పూర్తి

ఈ నెల 31న స్నాతకోత్సవం ● 979 మందికి పీహెచ్డీ పట్టాల ప్రధానం

● పూర్వ విద్యార్థి పద్మశ్రీ శాంతన్ నారాయణ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

● ఓయూ వీసీ ప్రో.రవీందర్



**సికింద్రాబాద్,విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం 83వ,స్నాతకోత్సవాన్ని ఈ నెల 31న,ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు వీసీ ప్రో.రవీందర్ చెప్పారు. బుధవారం ఓయూ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రిజిస్ట్రార్ ప్రో.పి.లక్ష్మీ నారాయణ, కంట్రోలర్ ప్రో.రాములు, పీఆర్ఓ ప్రో.ఫ్యాట్రిక్ తో కలిసి అయిన మాట్లాడుతూ.83 వ, స్నాతకోత్సవంలో 12 ఫ్యాకల్టీ పరిధిలో మిగతా 2లో

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**మేడ్చల్, విశాలభారతి:** జిల్లా వ్యాప్తంగా శాసనసభ ఎన్నికల సమయంలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్రూమ్లు, కౌంటింగ్ కేంద్రాలకు సంబంధించిన అన్ని వివరాలను  మార్పులు, చేర్పులకు సంబంధించిన పూర్తి సమాచారంతో అధికారులు సిద్దంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్నుంచి జిల్లాలోని ఆయా శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు, ఈఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై చర్చించి అవసరమైన పలుసూచనలు, సలహాలిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ అసెంబ్లి ఎన్నికల దృశ్యా ఎన్నికల ప్రవర్తన నియావళి ఉల్లంఘనలు జరగకుండా పటిష్టచర్యలు తీసుకునే క్రమంలో జిల్లాలొ ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది అందరు విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఫారం-6,7,8కు సంబంధించి డిస్పోజల్స్ను ప్రతిరోజూ చేయాలని ఎక్కడ కూడా పెండింగ్ ఉండకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. దీనికి సంబంధించి అవసరమైన చోట సిబ్బందిని పెంచి త్వరగా పూర్తి చేయాల్సిందిగా తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ త్వరలో ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో నామినేషన్ల స్వీకరణ తదితర పనులకు అవసమైన ఏర్పాట్లను ఇప్పటి నుంచే చేసుకోవాలని అందుకు సంబంధించి ప్రతి రోజూ రిపోర్టును తనకు పంపించాలని గౌతమ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ఈవీఎమ్ మ్యానువల్ పూర్తిగా తెలుసుకొని ఉండాలని... మరో రెండు మూడు రోజుల్లో ఈవీఎమ్లపై ట్రైనింగ్ నిర్వహించడం జరుగుతుందని అందుకు అవసరమైన సిబ్బంది వివరాలను సిద్దంగా ఉంచాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ వివరించారు. అలాగే ఎన్నికలకు సంబంధించి అబ్జర్వర్లు, ఖర్చుల వివరాలకు సంబంధించిన అధికారులు పరిశీలినకు వస్తుంటారని వారికి అధికారులు సహకరించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం నడుచుకోవాల్సిందిగా జిలా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ 83 స్నాతకోత్సవంకు ఏర్పాట్లు పూర్తి

▶▶ మొదటిపేజీ తరువాయి

1325 మంది విద్యార్థిని విద్యార్థులకు గతంలో ఎన్నడు లేనంత రికార్డు స్థాయిలో పీహెచ్డీ పట్టాలు ప్రధానం చేస్తున్నట్లు చెప్పారు. దీనిలో అధిక సంఖ్యలో మహిళలు ఉన్నారు. అని ఇక  ,పారిశ్రామిక వేత్తలు,ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు,వివిధ రంగాల్లో నిపుణులు ఉన్నారని చెప్పారు.57 మందికి గోల్డ్ మెడల్స్ అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డా.తమిళసై సౌందరరాజన్,ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించనున్నట్లు చెప్పారు. ఆడోబ్ ముఖ్య కార్య నిర్వహణాధికారి,( సి ఈ ఓ ), ఓయూ పూర్వ విద్యార్థి శాంతన్ నారాయణ్ కు 49వ,ఓయూ గౌరవ డాక్టరేట్ అందజేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ముగ్గురు ఓయూ పూర్వ విద్యార్థులకు ఓయూ గౌరవ డాక్టరేట్స్ ప్రధానం చేసినట్లు చెప్పారు. శాంతన్ నారాయణ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిస్తారన్నారు.20212022కు గాను 1325 మంది విద్యార్థులు పిహెచ్డి డిగ్రీలకు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో492 మంది మహిళలు కాగా,833 మంది పురుషులు,మరో45 మంది విద్యార్థులు 57 గోల్డ్ మెడల్స్ సాధించారు.పిహెచ్డి పట్టాకోసం దరకాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 28 నుంచి 30వ, తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి 3 గంటల వరకు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కార్యాలయంలో ఎంట్రీ పాస్,ఐడి కార్డ్ పొందవచ్చుఅని , గోల్డ్ మెడల్స్ కు దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 30 వ తేదీ 11 గంటల నుండి 3 గంటల వరకు ఎంట్రీ పాస్ స్వీకరించాలన్నారు. స్నాతకోత్సవానికి హాజరయ్యే ప్రతీ విద్యార్థికి ఎంట్రీ పాస్ తప్పని సరి అని తెలుపారు.వరుసగా మూడవ సారి డాక్టరేట్స్ ప్రదానం చేయడం 106 సంవత్సరాల ఓయూ చరిత్రలో ఎప్పుడు లేదన్నారు.ఇకపై ప్రతి సంవత్సరం స్నాతకోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఓయూ ప్రిన్సిపాల్స్, డీన్స్, డెరైక్టర్స్ , పాల్గొన్నారు.

# టీఎస్ సెట్ 2023కు సర్వం సిద్ధం

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 8వ, టీఎస్ సెట్ ను ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించాటానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీఎస్ సెట్ మెంబర్ సేకరేటరీ ప్రో.సి.మురళీ కృష్ణ ఒక ప్రకటన లో చెప్పారు. మొత్తం 29 సబ్జెక్టులలో నిర్వహించనున్న పరీక్షలో 40838 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. మొత్తం 43 పరీక్ష కేంద్రాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ, కర్నూల్ లాలో ఒకొక్క సెంటర్ లో తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ లో 15, అదిలాబాద్ 01, కరీంనగర్ 07, ఖమ్మంలో 04, మహబూబ్ నగర్ లో 02, నల్గొండ 01, నిజామాబాద్ 01, వరంగల్ 07 సెంటర్స్ లాలో పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. రోజు రెండు షిఫ్ట్స్ లాలో పరీక్షలు నిర్వహించనున్నట్లు  ఉదయం 9గం, 12గం, వరకు, మధ్యాహ్నం 2గం, 5గంటల వరకు పరీక్షల సమయం అని అభ్యర్థులు రెండు గంటల ముందే వారి వారి సెంటర్స్ కు చేరుకోవాలని సూచించారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించమని, ఇప్పటికే ఈనెల 20 నుండి హల్ టిక్కెట్స్ డౌన్లోడ్ పక్రియ నడుస్తోందన్నారు.ఇక నూతనంగా పరీక్ష సమయంలో మూడు గంటల పాటుగా పేపర్ 1 మరియు 2 అందుబాటులో ఉంటాయి అని చెప్పారు.గత మార్చిలో నిర్వహించిన సెట్ కంటే ఈ మారు దరఖాస్తులు సంఖ్య తగ్గింది.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి 19వ డివిజన్ ఇంచార్జ్ బొమ్మక్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్ పాల్గొన్నారు.డివిజన్ పరిధిలో ఉన్న ఈస్ట్ బృందావన్ కాలనీకి  చెందిన ముఖ్య నాయకులు పార్టీలో చేరడం జరిగింది.  వి అనిల్ కుమార్, డి సత్యనారాయణ, హనుమంతరావు, శ్రీనివాసులు, అనంత్ కుమార్, టి రవి చారి, వి శ్రీనివాస్, భగవాన్ రెడ్డి, విజయ్ కుమార్, సంతోష్గుప్తా, మునీరుద్దీన్, కుమారస్వామి, సదానంద్, లక్ష్మణ్ ,ఆనంద్,రమేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఉమాపతి రెడ్డి, పరమేశ్వర, టైల్స్ శీను. వెస్ట్ హనుమన్ నగర్ చెందిన ముఖ్య నాయకులు దామోదర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దాన గళ్ళ ఎల్లం, బాదం రవి, బాలనర్సయ్య, కె ఎస్ అబ్రహం, గాలయ్య, ప్రసాద్, చెక్కినాల శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, అరవింద్ రెడ్డి. కాలనీవాసులు చేరారు.







# నిర్లక్షానికి నిండు ప్రాణం బలి

ఈ నేపథ్యంలోసికింద్రాబాద్ బోయిని పల్లి పల్లవి మోడల్ హైస్కూల్ అస్మత్ పేట కు చెందిన జ్యోతి (42)గత 12ఎల్లనుంచి ఆ పాఠశాల లో వాహనం క్లీనింగ్ చేసే విధులు నిర్వహిస్తుంది. తన తో పాటు తన భర్త యాదగిరి సెక్యూరిటీ గార్డ్ గా పని చేస్తున్నాడు. ప్రతి రోజు లాగానే స్కూల్ కి చెందిన పార్కింగ్ గ్రౌండ్ లో బస్సు శుభ్రం చేసి,మరో బస్సుని శుభ్రం చేసేందుకు వెళ్లే తరుణం లో అదే స్కూల్ కి చెందిన టీఎస్ 08యూఏ 0276 వాహనం డీ కొత్తగా మృత్యువాతాపడింది. తల ముక్కు చెవి లో నుంచి రక్తశ్రావం కాగా ప్రాణాలు కోల్పోయింది. విషయాన్ని గమనించిన సహా ఉద్యోగలు రక్తము లో పాడిన్న జ్యోతిని వైద్యం కోసం హుటాహుటిన బోయిని పల్లి లో ఉన్న ప్రయివేట్ హిస్పిటల్ కి తరచగా...పరీక్షలు నిర్వహించిన అనంతరం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.విషయం తెలిసిన జ్యోతి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఏంఆర్ పీఎస్ రంగప్రవేశం తో వాస్తవాలు వెలుగులోకి పల్లవి స్కూల్ లో చోటుసుకున్న సంగటన తో మృతురాలు పక్షాన ఏంఆర్ పీఎస్ నేతలు యాజమాన్యం ను నిలదీయగ పొంతన లేని సమాదానాలతో చల్లగా జారుకుంటే యాజమాన్యం కి వ్యతిరేకం గా సికింద్రాబాద్ కాంటోన్మెంట్ యం ఆర్ పీ ఎస్ ఇంచార్జ్ కిషన్ మాదిగ ఆధ్వర్యంలో,ఏంఆర్పీఎస్ నాయకులు మృతిరాలి బంధువులు నినాదాలు చేశారు. ఖార్కాన ఇన్స్పెక్టర్ వివరణ బోయిని పల్లి లో పల్లవి మోడల్ హైస్కూల్ లో పనిచేసే జ్యోతి అదే స్కూల్ కి చెందిన బస్సు డీ కొట్టి చనిపోయిందన్న సమాచారం ఆడుకొని సంఘటన స్థలానికి చేరుకున్న సీఐ విద్యాసాగర్ రెడ్డి  ఎస్ఐ లకన్ పంచనామా చేసి మృతదేహన్నిగాంధీ హాస్పిటల్ కి తరలించారు అలాగే ప్రమాదానికి కారకుడైన సంతోష్ గౌడ్ (38) ను అదుపులోకి తీసుకుని క ఐపీసీ 304(ఏ) కింద కేసు నమోదు చేశారు. పోలీస్ స్టేషన్లోస్కూల్ యాజమాన్యం హైడ్రమా మృతిరాలు జ్యోతి కుటుంబానికి న్యాయం చేయడం లో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ, స్టేషన్ లో 6 గంటలు కాలయాపన చేశారు .దేని తో సికింద్రాబాద్ కాంటోన్మెంట్ ఏంఆర్పీఎస్ నాయకులు,జ్యోతి కుటుంబ సభ్యులు సమయం వృధా చేయడమే కాకుండా అసలు విషయాన్ని దాస్తున్నారని మానేజ్మెంట్ ను నీలదీయడం తో డ్రైవర్ సంతోష్గౌడ్ హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ లేదని ఎల్ఆర్ పై విధులు నిర్వహిస్తున్నాడని, ఈ సంఘటన పై పూర్తి బాధ్యత స్కూల్ యాజమాన్యందే అంటు కిషన్ మాదిగ హెచ్చరించడం తో దిగివచ్చిన యాజమాన్యం ఐదు లక్షలు ఇచ్చి చేతులు దుల్పున్నట్లు విశ్వసానీయ సమాచారం. అలాగే ఏం ఆర్ పీ ఎస్ సీనియర్ నాయకులు అజిత్ కళ్యాణ్ మాట్లాడుతూ వాహనభీమా లబ్ది మృతురాలి కుటుంబం కు అందించాలని లేని పక్షం లో కోర్టు మెట్లు ఎక్కెందుకు వెనకడమని స్పష్టం చేశారు.



## పద్మరావు పాదయాత్ర ప్రచారంను విజయవంతం చేయండి

### కురెల్లి నాగరాజు గౌడ్

**సికింద్రాబాద్, విశాల భారతి:** నేడు తార్నాక డివిజన్ పరిధిలోని మనికేశ్వరి నగర్ నుండి ప్రారంభం కానున్న డిప్యూటీ స్పీకర్ తిగుళ్ల పద్మారావు పాదయాత్ర ను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ యూత్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కురెల్లి నాగరాజు గౌడ్ ఒక ప్రకటన లో కోరారు. పద్మారావు చొరవ తో సికింద్రాబాద్ అభివృద్ధి చెందినట్లు అనేక సంక్షేమ పథకాలు స్థానికులకు ఎక్కువ సంఖ్యలో మంజూరు చేయించిన ఘనత పద్మారావు దే అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండే నేత అని అభివృద్ధికి ప్రధాత అని అన్ని వర్గాలను చెరదీసి అక్కున చేర్చుకున్న నేత పద్మారావు అన్నారు.



## కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ గా శివ కుమార్

**సికింద్రాబాద్, విశాలభారతి:** తార్నాక డివిజన్ లాలపెట్ కు చెందిన శ్రీరామ్ శివకుమార్ హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ గా నియమితులయ్యారు. శ్రీరామ్ శివకుమార్ కు టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ శ్రీ మధు యాష్కి గౌడ్ నుండి నియామక పత్రం అందుకున్నారు.గతం శివకుమార్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం హైదరాబాద్ జేఏసీ గా పలు ఉద్యమాలు చేయడం తోపాటుగా తెలంగాణ ఉద్యమ సమయంలో హైదరాబాద్ నగరంలో ఉద్యమించారు.ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో రానున్న లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి కృషి చేస్తానని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం లో సోషల్ మీడియాలలో ఇతర ప్రచారం లో నూతన టెక్నాలజీని జోడించి అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడతానన్నారు.శివ కుమార్ ను పలువురు కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.



## బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ నాయకులు

**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు చెందిన కాంగ్రెస్ నాయకుడు నర్సింగ్ రావు, పలువురు కార్యకర్తలు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్ అధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై పార్టీ కండువా కప్పుకోవడం జరిగిందన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం మంత్రి మల్లారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి మహేందర్ రెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు శేకర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామస్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు దుర్గం వెంకటేష్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, బాలమల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## బూటకపు హామీలతో ప్రజలను మోసం చేయలేరు

### మునీగొండ శేఖర్



**మేడ్చల్,విశాలభారతి:** అబద్ధాలు చెప్పడమే అలవాటుగా బూటక హామీలు ఇవ్వడమే పనిగా పెట్టుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్ మునీగొండ శేఖర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపిస్తారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యక్తి విధానాలను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులు తప్ప తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోగా కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు తాము చేసామని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ కుటుంబానికి తప్ప సామాన్య ప్రజానీకానికి ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలను సామాన్యలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు. కాంగ్రెస్ ఆరు పథకాలకు ప్రజలు ఆకర్షితులై స్వయంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వారందరికీ అభినందలు తెలియజేశారు.

## చతుర్వేద పూర్వక మహాగణపతి పూజలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**షాద్ నగర్,విశాలభారతి:** అయుత చండి అతి రుద్రం శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం 81 వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం లో భాగంగా శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ నేతృత్వంలో గురువారం ప్రారంభమైన చతుర్వేద పూర్వక మహాగణపతి పూజలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహా గౌడ్, మల్చలం మురళి, ఎంకనోళ్ల వెంకటేష్, గజ్జల ప్రవీణ్, నర్సింహాయాదవ్, నరేందర్ రెడ్డి, నరేష్, రమేష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## విపక్షాలను నమ్మితే రాష్ట్రం అంధకారమే

### ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్

**షాద్ నగర్,విశాలభారతి:** వచ్చే ఎన్నికల్లో విపక్షాల మాటలు నమ్మితే తెలంగాణ మళ్లీ అంధకారమే అవుతుందని, సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్ స్పష్టం చేశారు.గురువారం షాద్ నగర్ నియోజకవర్గపరిధిలోని కమ్మదనం,గంట్లవెల్లి,శేరిగూడ,మధురాపూర్,కుందేల్ కుంట తండా,నేరళ్ల చెరువు,చింతగూడ, కాశిరెడ్డిగూడ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు, యువత ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గత 9యేండ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు.అభివృద్ధి, సంక్షేమంలో దేశంలో మనమే ఆదర్శంగా ఉన్నామని, దేశంలో బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మనలాంటి ఒక్క పథకమైనా ఉందా..? చెప్పాలని ఆయన ప్రశ్నించారు.ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసిన కారు గుర్తు పార్టీకి అండగా ఉండాలని, ముఖ్యమంత్రి సహకారంతో నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తనను మరోసారి ఆశీర్వదించాలని అంజయ్యయాదవ్ కోరారు.

**బిఆర్ఎస్ లో చేరికలు...**

ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు ఊపందుకున్నాయి. నియోజకవర్గంలోని కొందుర్గు మండలం ఉత్తరాసిపల్లి,కేశంపేట మండలం బైర్ ఖాన్ పల్లి గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన వారు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అంజన్న ను మూడోసారి గెలిపించుకుంటామన్నారు. ఆయా కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే భీక్ష్వ కిష్టయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి,నాయకులు విశ్వం, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బేధాలు పక్కన పెడదాం

### "కాంగ్రెస్" ను అధికారంలోకి తెద్దాం

### దంగు శ్రీనివాస్ యాదవ్ తో చర్చలు జరిపిన మాజీ ఎమ్మెల్యే



**షాద్ నగర్ ,విశాలభారతి:** పార్టీకి ఎంతో కష్టపడి పనిచేసిన అందరికి పార్టీ టికెట్ లభించదని, టికెట్ రాకపోతే బాధ ఉండటం సహజమేనని, కష్టాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీకి నాయకుల,కార్యకర్తల బలం అవసరమని అభిప్రాయ బేధాలు పక్కన పెట్టి మొదలు పార్టీని అధికారంలోకి తెచ్చుకుందామని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు.గురువారం షాద్ నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దంగు శ్రీనివాస్ యాదవ్ ను మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు శ్రీనివాస్ యాదవ్ ను ఆయన స్వగృహంలో కలిసి చర్చలు జరిపారు.చిన్న చిన్న మనస్పర్ధలు, అసంతృత్తులు సహజమేనని వాటిని ఎన్నికల సమయంలో పక్కన పెట్టి ముందుకు వెలదామని , వీర్లపల్లి శంకర్ ను గెలిపించాల్సిందిగా ప్రతాప్ రెడ్డి శ్రీనివాస్ యాదవ్ ను కోరారు. దీనికి అంగీకరించిన శ్రీనివాస్ యాదవ్ పార్టీ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వీర్లపల్లి శంకర్ గెలుపుకు అంకితభావంతో పనిచేస్తానని ప్రతాప్ రెడ్డికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు నక్క బాలరాజ్, కొంకల్ల చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి, జమ్రుద్ ఖాన్ జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com




# గడపగడపకు బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరించాలి

**మేడ్చల్ మండలంలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీల ఏర్పాటు**
**దయనంద్ యాదవ్**

**మేడ్చల్ , విశాలభారతి:** మేడ్చల్ మండలం లోని రావల్ కోల్, ఎలంపేట్, రాజబోల్లారాం తండా, మునిరాబాద్ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందిని మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ తెలిపారు. ఈ సందర్బంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బూత్ కమిటీ లుగ ఏర్పాటైన ప్రతి ఒక్కరూ రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఆయా గ్రామాలలో ఎర్పాటు చేసిన బూత్ కమిటీలు గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదావ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, యూత్ అధ్యక్షులు హరత్ రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేశం, సర్పంచ్ లు మహేందర్ ముదిరాజ్, గణేష్, మాంగ్య నాయక్, వెన్నెల రామకృష్ణ, ఎంపిటిసి కుమార్, నాయకులు రాజమల్లా రెడ్డి, రవి, ప్రభా కర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గ్రామశాక అధ్యక్షులు నరేందర్, రాజశేఖర్, సత్తి రెడ్డి, రవి నాయక్, మేడ్చల్ మండల జెనరల్ సెక్రెటరీ నవనీత తదితరులు పాల్గొన్నారు.





# పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

**మేడ్చల్ విశాలభారతి:** మేడ్చల్ మండల పరిధి లోని పూడూరు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోప్తంగా యంత్ర ప్రతిష్టాపనతో పాటు శంకువును ఏర్పాటు చేసి పూర్ణాహుతి హోమం నిర్వహించారు. ఈ సందర్బంగా సంఘం ప్రధాన కార్యదర్శి రఘు మాట్లాడుతూ గ్రామస్తుల అందరి సహకారంతో ఆలయ నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తామన్నారు. పెద్దమ్మతల్లి ఆశీస్సులతో గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నీరుడి రఘు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మార్కంటి



యాదయ్య, మాజీ అధ్యక్షుడు సార రామలింగం, సర్పంచ్ బాబు యాదవ్, వార్డు సభ్యులు, యూత్ అధ్యక్షుడు మర్కాంటి నాగరాజు, ఉపాధ్యక్షులు జీ.పరమేష్, శ్రీరామ్, గౌతమ్, ప్రధాన కార్యదర్శి శ్రావణ్, తిరుమణి రమేష్, సంఘం నాయకులు మేకల కృష్ణ, బాలు, తుపాకుల కృష్ణ, దేవేందర్, ప్రభాకర్, నర్సింహ, శ్రీనివాస్, రాజు గ్రామ పెద్దలు నక్క మల్లికార్జున్, కోలా వెంకటేష్, గాదం రాములు, డప్పు కృష్ణ, దుందిగాళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు



# ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలి

**తెలుగు తెలంగాణ పురోహిత అర్చక స్టేట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు చల్ల పిఎస్ ఆంజనేయ శర్మ**

**తార్నాక,విశాల భారతి:** భగవంతుడి ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని తెలుగు తెలంగాణ పురోహిత అర్చక స్టేట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు చల్ల పిఎస్ ఆంజనేయ శర్మ ఆకాంక్షించారు. ఈ మేరకు తార్నాక డివిజన్ లాలాపేట్ లక్ష్మీ నగర్ లో ఆంజనేయ శర్మ జన్మదిన వేడుకలు ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగాయి. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, బ్రాహ్మణులు, యువత వేడుకల్లో పాల్గొని శాలువాలు, పూల బొక్కలతో ఘనంగా సత్కరించి బర్త్డే విషెస్ తెలిపారు. అనంతరం ఆంజనేయ శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణ సమాజాన్ని ఐక్యం చేస్తూ వారిని అభివృద్ధి చేయడానికి శాయా శక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు చుక్క గణేష్ ముదిరాజ్, మల్లికార్జున్ (మల్లన్న) తదితరులు పాల్గొన్నారు.

# పాషా,నరహరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**సీపీఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కాడిగళ్ల భాస్కర్**

**తుర్కయంజాల్, విశాలభారతి:** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఉద్యమ నిర్మాతలలు కామ్రేడ్ మహబూబ్‌పాషా, నరహరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కాడిగళ్ల భాస్కర్ అన్నారు. తుర్కయంజాల్‌లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో పాషా, నరహరి 34వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ప్రాంతంలో భూస్వాముల ఆగడాలపై, పేదల అణచివేతపై పాషా నరహరి వీరోచిత పోరాటం సాగించారన్నారు. దోపిడీ, పీడనల విముక్తి కోసం ఎర్రజెండా చేతబట్టి పోరాడిన యోధులన్నారు. అనేక గ్రామాల్లో కమ్యూనిస్టు పార్టీని, ప్రజా సంఘాలను నిర్మించారన్నారు. భూపోరాటాలతో ప్రభుత్వ భూములను పేదలకు పంచిన ఘనత వారికే దక్కుతుందన్నారు. పాషా, నరహరి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, జిల్లా కమిటీ సభ్యులు డి.కిషన్, గోరెంకల నర్సింహ, నాయకులు యం.సత్యనారాయణ, ఐ.భాస్కర్, జె.ఆశీర్వాదం, బి శంకరయ్య, ఆర్.ప్రశాంత్, కుంచెం వెంకటకృష్ణ, తోడే కృష్ణకుమార్, మండల విజయ్ కుమార్, దోమలపల్లి శ్రీధర్, మద్దెల యాదయ్య తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ పార్టీకి నత్తి మైసయ్య రాజీనామా

**నత్తి మైసయ్య దారిలో పలువురు ప్రజా సంఘాల నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు**
**బిఆర్ఎస్ లో తెలంగాణ ఉద్యమకారులకు,రాష్ట్ర కార్మికులకు తీవ్ర అన్యాయం**



**బోడుప్పల్,విశాల భారతి:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా దాదాపు 1700 రోజులు నిరసన దీక్ష చేసి బోడుప్పల్ ఖ్యాతిని రాష్ట్రవ్యాప్తం చేసి కేసీఆర్ మన్ననలు పొందిన తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య తన అనుచరులతో కలిసి "బిఆర్ఎస్ పార్టీ" సభ్యత్వానికి రాజీనామా చేశారు.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది విద్యార్థులు తమ ప్రాణాలను అర్పించారు మరెందరో ఉద్యమకారులు తమ జీవితాలను పణంగా పెట్టి రాష్ట్రసాధన కోసం కృషి చేశారని,తెలంగాణ రాష్ట్రం సాధించాక టిఆర్ఎస్ పార్టీ రాజకీయ పార్టీగా మారి తెలంగాణ ద్రోహులకు అడ్డగా మారి,ఉద్యమకారులను పట్టించకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది ఉద్యమకారుల జీవితాలు రోడ్డున పడ్డాయని తెలంగాణ ఉద్యమకారులకు జరిగిన అన్యాయానికి,మంత్రి మల్లారెడ్డి నీయంతగా వ్యవహరించిన తీరు, కార్మికులకు జరిగిన అన్యాయానికి మనస్తాపంతో,బిఆర్ఎస్ పార్టీ శాశ్వత సభ్యత్వానికి రాజీనామా చేశానని, తనతోపాటు ప్రజా సంఘాల నేతలు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు కూడా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారని వెల్లడించారు త్వరలోనే ముఖ్య అనుచరులతో చర్చించి భవిష్యత్ ప్రణాళికను వెల్లడిస్తామని నత్తి మైసయ్య అన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# బోయినపల్లి డివిజన్‌లో ఎన్నికల ప్రచార శంఖరావం

**మాధవరం కృష్ణరావు కలి సొచ్చిన ఓల్డ్ బోయిన్ పల్లి • బూత్ స్థాయి సమావేశం, పార్టీ కార్యాలయం ప్రారంభం**

**కంటోన్మెంట్, విశాలభారతి:** కూకట్పల్లి నియోజకవర్గం లో ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ తనకు కలిసి వస్తుందని సిట్టింగ్ ఎంఎల్ఎ మాధవరం కృష్ణా రావు ఆశభావం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఎన్నికల్లో అతి భారీ మెజార్టీ తో గెలుపు ఖాయమని తెలిపారు. సర్వత్రి ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కృష్ణా రావు ఎన్నికల ప్రచార నగార ఓల్డ్ బోయిని పల్లి డివిజన్ నుంచే ప్రారంభిస్తారు. మౌలిక సమస్య పై చర్చించించి, అధికారులతో సమీక్ష చేసి పరిష్కారం చేశారు. నియోజకవర్గం కు అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసిన ఘనత కృష్ణరావుకే దక్కింది. ఇక జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న కూకట్పల్లి సర్కిల్ కార్యాలయం లో అత్యధిక ఘన్నులు యేటా 270 కోట్ల పై చిలుకు వసూల్ చేయడం, దానికి అనుగుణంగా ప్రభుత్వం నుంచి నిధులు తీసుకునివచ్చి అభివృద్ధి చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ప్రముఖ పుణ్య క్షేత్రాలు సందర్శించి పాత మొక్కులు తీర్చుకొని, కొత్త కోరికలు తీర్చాలని దేవుళ్ళని కోరారు. భాగ్య శ్రీ సామాజిక భవనము



లో బూత్ స్థాయి సమావేశం లోపాల్గొన్నారు. మాధవరం కృష్ణారావు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ గులాబీ బాస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణ రాష్ట్రము లో భారాసా వ్యవస్థాపకుడు, సీఎం కెసిఆర్ పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా లబ్దిదారులకు అందేలా రూపకల్పన చేయడం, ఇతరరాష్ట్రా ల నేతలకు ఆదర్శం గా తీసుకున్నారని తెలిపారు. అలాగే బోయిన్ పల్లి డివిజన్ నుంచి మునుపటి కన్నా వచ్చే ఎన్నికల్లో భారీ నుంచి అతి భారీ మెజారిటీ వచ్చేవిందా అందరు ముందుకు సాగాలని కార్యకర్తలుకు దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్, బోయిని పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ జి నరేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మక్కల నర్సింరావు, కర్రీ లావణ్య, కూకట్పల్లి నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు హిజజ్, డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు ఇర్ఫాన్, డివిజన్ ఎస్సి సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, డివిజన్ జనరల్ సెక్రటరీ మేకల హరినాథ్, కూకట్పల్లి కార్మిక విభాగ కార్యదర్శి సిహెచ్ పోచయ్య, ఉదయ్ రాణి, లలిత, ఉమా తదితరులు పాలొగొన్నారు.

# ప్రో.వనమాల.ఉమామహేశ్వర్ కు ప్రతిష్టాత్మక పురస్కారం

**విద్యార్థులను ప్రోత్సాహిస్తు, నూతన వాహనాల రూపకల్పనలో విశేష కృషి**
**పలువురు శుభాకాంక్షలు**

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మెకానిక్ ఇంజనీరింగ్ విభాగం ప్రో.వనమాల.ఉమా మహేశ్వర్ కు ప్రతిష్టాత్మక అవార్డ్ కు ఎంపిక ఐయ్యారు. సొసైటీ ఆఫ్ ఆటోమేటివ్ ఇంజనీర్స్ ఇండియా అనే ప్రతిష్టాత్మకం అయిన సంస్థ నుండి దక్షిణ భారతదేశ విభాగం అందించే లీడర్ షిప్ అవార్డ్ ను అయిన ఇటీవలే చెన్నైలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమం లో అందుకున్నారు. ఎస్ఎఈ ఇండియా దక్షిణ భారత దేశ విభాగం పనితీరు లో గొప్ప నాయకత్వ పాత్ర పోషించినందుకు గాను అయిన కు అవార్డ్ వరించింది. ప్రో. ఉమామహేశ్వర్ ఓయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ఎఈ కాలేజియేట్ క్లబ్ ను స్థాపించి గత 10 సంవత్సరాలుగా విద్యార్థులను ప్రోత్సాహించారు. రాష్ట్ర జాతియ స్థాయిలో వివిధ ఫొటోల్లో విద్యార్థులతో నూతనంగా రూపొందించిన వాహనాలతో పలు బహుమతులు పొందేలా విద్యార్థులను ప్రోత్సాహించారు. ఈ క్లబ్ విద్యార్థులు జాతి స్థాయి ఫొటోల్లో సత్త చాటారు. గత సంవత్సరం నుండి ఆయనకు ఈ అవార్డు అందుకున్నారు.




అయిన ప్రస్తుతం హైదరాబాద్ చాప్టర్ ఎస్ఎఈ అధ్యక్షుడు గా పనిచేస్తున్నారు. గతంలో కూడా అయిన పలు అవార్డ్స్ పొందారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఉపాధి కల్పన మరియు నూతన వాహనాల రూపకల్పన లో విశేష కృషి చేశారు. పలువురు సహచర అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు అయినను అభినందించారు. ఈ అవార్డు తన బాధ్యతలను మరింత గా పెంచిదన్నారు.

# అనారోగ్యంతో ఉన్న విద్యార్థిని ఆదుకున్న యంఎస్ఎన్ రెడ్డి

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్సు కెమిస్ట్రీ విభాగం లో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని లయశ్రీ అనారోగ్యంతో బాధపడుతున్నారు. సికింద్రాబాద్ లోని యశోద ఆస్పత్రిలో ఐసియు లో చికిత్స పొందుతున్న విషయాన్ని కెమిస్ట్రీ విభాగం బిఓఎస్ ప్రో.ఉమేష్ ద్వారా తెలుసుకున్న విభాగం పూర్వ విద్యార్థి యం ఎస్ ఎన్ రెడ్డి ల్యాబ్స్ చైర్మన్ యం ఎస్ ఎన్ రెడ్డి సదరు విద్యార్థినికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అయిన సేవానిరతిని విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు అభినందించారు. విద్యార్థిని కుటుంభ సభ్యులు, అధ్యాపకులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. అయిన గతంలో విభాగం అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందజేశారు.





# మైనంపల్లిపై ఆరోపణలు తగదు

**అల్వాల్, విశాలభారతి:** రాజకీయ భిక్ష పెట్టిన మైనంపల్లిపై ఆరోపణలు తగదని 135 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంజీవ్ అన్నారు. గురువారం 135 కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మైనంపల్లి హనుమంతరావు పై విమర్శలు చేస్తే సహించబోమంటూ హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే చింతల కనుక రెడ్డి ఎమ్మెల్యేగా మల్కాజిగిరి కి సేవలు అందించిన ఆయన కుటంబసభ్యులు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నించలేదని గుర్తు చేశారు. తెలంగాణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎంతోమంది ఉద్యమకారులు ఉద్యమంలో పోరాడారు. పోరాటానికి పురుడు పోసిన అల్వాల్లో ఇప్పుడు ఒక్కరన్న ఉద్యమకారున్ని భాగోగూలు తెలుసుకున్నారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు కళ్ళు తెరిచి ఉద్యమకారులను ఆదుకోవాలని అని కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

**సాయన్న హయాంలో ప్రతివార్డు అభివృద్ధి**
**కంటోన్మెంట్ వార్డు 5లో లాస్యనందిత పాదయాత్ర**
**ప్రచారం లో సెల్ఫీ దిగి, దండం పెట్టి, కూరగాయలు అమ్మిన లాస్య నందిత**

**విశాలభారతి, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** అభివృద్ధిని చూసి ఓటర్లు అధికారం కట్ట ఎట్టాలని బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గం లో ప్రజలతో మమేకం అయ్యేలా వార్డ్ లో పాదయాత్ర చేపట్టారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న నాయకత్వంలో ప్రతి వార్డును అభివృద్ధి చేశారని తెలిపారు. మరోసారి బీఆర్ఎస్ కు పట్టం కడితే కంటోన్మెంట్ రూపురేకలు మారుస్థాని స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం 5 వార్డు పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో ఆమె పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. మహాత్మాగాంధీ నగర్ బస్తీ, సంజీవయ్య నగర్, వీకర్ సెక్సన్, సెకండ్ లక్ష్మీనగర్, ఇంద్రపురి రైల్వే కాలనీలో పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రలో



బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, సీనియర్ నాయకులు పెద్దల నర్సింహ్మా యాదవ్, పార్టీ నేతలు గిరి, రావు, రాజు, రిచర్డ్ రాజు, బాలమ్మ, పద్మ, మాస్టర్ తో పాటు యువ నాయకులు, ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, మహిళా విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు మహేశ్వరంలో స్థానం లేదు

- **బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్**
- **జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు బీఆర్ఎస్ కు రాజీనామా**
- **సిద్ధాల దశరథ్ త్వరలో అనుచరులతో బీజేపీలో చేరిక**

**మహేశ్వరం, విశాల భారతి:** మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు స్థానంలో లేదని బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మీర్‌పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ వాసి, మాజీ ఎంపీటీసీ, రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు సిద్ధాల దశరథ్ గురువారం బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. త్వరలో బీజేపీలో చేరేందుకు తన అనుచరగణంతో కలిసి మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములును కలిశారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... మంత్రి సబితమ్మ అనుచరులకు తప్పా.. మహేశ్వరం నియోజకవర్గంలో సీనియర్లను ఏ మాత్రం మంత్రి సబితారెడ్డి పట్టించుకోవటం లేదన్నారు. సిద్ధాల దశరథ్ రాకతో బీజేపీకి కొత్త ఊపు వస్తుందన్నారు. పార్టీలో



ఆయనకు సముచిత స్థానం ఇచ్చి గౌరవిస్తామన్నారు అందెల శ్రీరాములు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నాయకులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కురుమ సంఘం నేతలు పాల్గొన్నారు.

# బుక్క వేణుగోపాల్‌కు దసరా శుభాకాంక్షలు

**శంషాబాద్, విశాల భారతి:** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ ను ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలిపిన శంషాబాద్ మండలం నర్కూడ గ్రామ యువకులు. ఈ కార్యక్రమంలో నర్కూడ గ్రామ వార్డు మెంబర్ మేడిబై శ్రీనివాస్ , ముంజగాళ్ల కరుణాకర్, కొంగర ప్రణయ్ , పర్వతం నవీన్, ఎలగల్ల



సాయి, తొంట శ్రీకాంత్, నాని తదితరులు పాల్గొన్నారు.